19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 15 ఏప్రిల్ 2025

పేజీలు : 8

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 14 :** సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావిగా ,భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం

2లో

## ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

◆రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు

◆రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

◆మంథని పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు

◆101 కోట్ల 90 లక్షల రూపాయల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ **(మంథని,) ఏప్రిల్ 14 :** రాజ్యాంగ స్పూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంథని లో పలు గ్రామాలకు రొడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.మంథని పట్టణం పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించామని అన్నారు. ఎక్లాస్ పూర్ నుంచి ఖమ్మం పల్లి రహదారి పునరుద్ధరణ పనులను 11 కోట్ల 90 లక్షలతో, ఖమ్మం పల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో, మంథని నుంచి ఓడెడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు.ట్రాఫిక్ సమస్య పరిష్కారం, సులభంగా వాహన మూమెంట్ ఉండేలా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.పగుళ్ల గుట్టలో దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని మంత్రి తెలిపారు. నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని, దీనిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఒకసారి రోడ్డు వేస్తే 15 సంవత్సరాల వరకు ఎటువంటి సమస్య రావద్దని మంత్రి సూచించారు. ప్రపంతంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా

2లో

## నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్




◆సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు

◆ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 14 :** నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ అని, సర్వ మానవళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించగా, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, ఎస్పీ అశోక్ కుమార్ తో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలనకు కృషి చేశారని, ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమన్నారు. కొన్ని శక్తులు రాజ్యాంగాన్ని నీరుగార్చే కుట్ర చేస్తున్నారని, భారత రాజ్యాంగం పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి

2లో

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలి

◆అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఘన నివాళి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 14 :** అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి కొనియాడారు.. భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం కొత్తపల్లి లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా దేశానికి వారందించిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు.ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందనిపునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలోజయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రోళ్ల మల్లేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యం గౌడ్ , బిఆర్ఎస్ నాయకులు జమీలుద్దీన్ , మాజీ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘ నాయకులు గోనె రవి, చంద్రపల్కల అజయ్ వేముల చంద్రశేఖర్ స్వర్గం నరసయ్య గడ్డం శ్రీనివాస్ ఎర్రం కనకా రెడ్డి చిలుక హనుమంత రెడ్డి జేరిపోతుల వాసు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## భారతరత్న బీ.ఆర్ అంబేద్కర్ అందరివారు

◆ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

◆సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జయంతి వేడుకలు

◆నివాళులర్పించిన ప్రభుత్వ విప్, కలెక్టర్ ఎస్పీ, ప్రజా ప్రతినిధులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట , ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న బీఆర్ అంబేద్కర్ అందరివారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప తదితరులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. దేశంలోని ప్రతి గ్రామం, పట్టణంలోనే కాకుండా పలు దేశాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు

2లో

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 14 :** రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని జగ్గసాగర్, చౌలమద్ది,వెల్లుల్ల, ఆత్మనగర్,ఆత్మకూర్ గ్రామాల్లో జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ మేరకు సోమవారం ఆయా గ్రామాలలోని అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు, దళితసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాటలతో అలరించి స్వీట్ల పంపిణీ చేసి పలు కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ కాటిపెల్లి రాధ శ్రీనివాస్, శంకరయ్య, గంగాధర్, రమేష్, కార్యదర్శులు ప్రశాంత్,రవి, నారాయణ, నిజాముద్దీన్,మహేష్, నాయకులు కొమ్ముల రాజ్ పాల్,అడ్వకేట్ రాజేందర్,చిలివేరి విజయ్, రాజేందర్, నీలమ్మ,నేరెళ్ల ప్రభాకర్, అంజయ్య, శ్రీధర్,శ్రీను దళిత సంఘాల నాయకులు గ్రామ ప్రజలు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకుడు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఏప్రిల్,14 :** కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్లో బాబా సాహెబ్ డా,, భీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బిజెపి నాయకుడు సురభి నవీన్, బిజెపి సీనియర్ నాయకులు ఇందూరి సత్యం.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి గా అభివర్ణించారు. భారతీయ సమాజంలో కూడా దళితులు, పేదలు, మహిళలకు సమాజంలో సమాన గౌరవం కల్పించే దిశగా రాజ్యాంగ కల్పన చేసిన వ్యక్తిగా అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, స్వాతంత్ర్యం, విద్య, శ్రామిక హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, ఆయన భావాలు సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు, డీసీ ఆర్బీ డిఎస్పి సురేష్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు,రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 14 :** తిమ్మాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి,తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాతంగి లక్ష్మణ్, గౌరవాధ్యక్షులు కనకం రాములు,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మామిడి విద్యాసాగర్,కన్నం నర్సయ్య, మాతంగి శంకర్,గూడ కమలాకర్,వడ్లూరి శంకర్,అలువాల సంపత్, కన్నం అంజయ్య,లక్ష్మణ్,సంగుపట్ల మల్లేష్, నగునూరి బాబన్న,అల్వాల కుమార్,తాటి పెల్లి సంపత్,లింగం కుమార్,కవ్వంపల్లి రవి, బోర్ర వంశి,దొంత కనకయ్య,తిరుపతి,రోడ్డ మహేష్, అసంపల్లి అశోక్,ఎల్క ప్రేమ్ చంద్,దాసరి రాజశేఖర్,దొంత తరుణ్ ,ప్రసాద్,ఓరుగంటి మల్లయ్య, బట్టు తిరుపతి శ్రీనివాస్ తాటిపల్లి రాజు కనకం నరేష్ ఎలగందుల విష్ణు, రేపాక బాబు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న బీ.ఆర్ అంబేద్కర్ అందరివారు

**మొదటి పేజీ తరువాయి...**
అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లో ఈ స్థాయికి ఎదిగానని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు రాష్ట్ర శాసన సభ ఆమోదించిందని, రాష్ట్ర శాసనసభలో బీసీ బిల్లును బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రవేశ పెట్టారని, దానిని బలపరిచే అవకాశం బీసీ బిడ్డగా తనకు రావడం మర్చిపోలేని మంచి అనుభూతి అని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కూడా అమలు కానుందని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్మాణానికి ఒక ఎకరం భూమి, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఎస్సీల సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న తనదృష్టికి తీసుకురావాలని సంఘాల నాయకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.20వేల కోట్ల రుణమాఫీ చేసిందని, అర్హులైన ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తుందని, మహిళలందరికీ ఉచితంగా బస్సు సేవలు అందిస్తుందని, పేద ధనిక తేడా లేకుండా అందరూ సన్న బియ్యం తినాలని మహోన్నత ఉద్దేశంతో పథకాన్ని అమలు చేస్తుందని ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. నేత కార్మికుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేసుకున్నామని,నేతన్నలందరికీ ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో చీరలు ఉత్పత్తికి ఆర్డర్ ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం లో వివిధ శాఖలకు అవసరమయ్యే అన్ని ఆర్డర్లు సిరిసిల్లకు అందించేలా ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధి ఆగదని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేస్తుందని ప్రభుత్వ వేల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజా మనోహర్ రావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు విజయలక్ష్మి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, దళిత సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్

**మొదటి పేజీ తరువాయి...**
చేయాలన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే డా. సంజయ్కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క కులానికి, మతానికి పరిమతం కాదని, ఆయన అందరివాడన్నారు.



ప్రజలందరికి సమాన హక్కులు కల్పించి కుల, మత బేధం లేకుండా ప్రజాస్వామ్య రాజ్యంలో ఐకమత్యంగా కలిసి ఉండటానికి కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాగమేనన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. అనంతరం మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ పౌరులందరికీ కులమతాలకు అతీతంగా విద్యాబోధన చేపట్టాలని, విద్యతోనే చైతన్యం వెల్లివిరుస్తుందన్నారు. సమాజం పట్ల తమ బాధ్యతలు నిర్వర్తించేందుకు విద్య తోడ్పాడుతుందని, భారత రాజ్యాంగంలోని నిబంధనలకు అనుగుణంగా సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలందరికి విద్యను అందించాలని, విద్యతోనే జీవితంలో అజ్ఞానపు చీకటలు తొలగిపోతాయన్నారు. ఉచిత నిర్బంధ విద్యహక్కు చట్టం అనుసరించి ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు ఉచిత విద్య అందించేందుకు సీట్లు కేటాయించాలని, అప్పుడే విద్యహక్కు చట్టం సంకల్పం నెరవేరుతుందన్నారు. అనంతరం విప్ అడ్లూరి లక్ష్మణ కుమార్, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డిలు కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజ్కుమార్, డిఎస్పీ రఘుచందర్, మున్సిపల్ కమిషనర్ స్పందన, తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి సభ్యులు, అధికారులు, కళాకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

**మొదటి పేజీ తరువాయి...**
భారతదేశం ఆవిర్భవించడంలో బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అట్టడుగు వర్గాలలో జన్మించి ప్రపంచ మేధావిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎదిగారని, స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశానికి రాజ్యాంగం రచించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు.రాజ్యాంగ స్ఫూర్తి కాపాడాలని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని తమ పార్టీ, ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని అన్నారు. సమగ్ర వర్గాల అభివృద్ధి ధ్యేయంగా, అందర్నీ కలిపి మందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.దశాబ్దాల కాలంగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు.ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొట్టమొదటిసారిగా రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టామని అన్నారు.దళిత వర్గాలకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు పేదలకు సమన్యాయం జరగాలని ఆలోచించిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయన స్ఫూర్తి ప్రజలలోకి తీసుకుని వెళ్లే విధంగా మన నాయకుడు పోరాటం చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు.మంథని పట్టణంలో కోటి రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని హంగులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని, వీటిలో ఒక చిన్న గ్రంథాలయం స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించామని, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా,సన్న బియ్యం సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, 15 రోజులలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని మంత్రి తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇండియా గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు.సోమన్ పల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాలు కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు.అనంతరం మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఆర్ అండ్ బి ఎస్. ఇ. కిషన్ రావు,ఈ ఈ భావ్ సింగ్ , ఆర్డీవో సురేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరు ముందుకు రావాలి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 14 :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుండాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాష అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ పార్కులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావి గా అంబేద్కర్ గుర్తింపు పొందారన్నారు. సమాజంలో కుల వివక్ష నశించి ప్రతి ఒక్కరూ సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేశారన్నారు. అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో Amc డైరెక్టర్ సంగు గంగాధర్,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప మహానీయులు

**-మౌలానా మజార్ ఖాస్మీ,**
**ఇస్లామిక్ జమాత్ నైముద్దీన్**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఏప్రిల్,14 :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా జామ్యాతుల్ పూలే మా హింద్ అధ్యక్షులు మౌలానా మజార్ ఖాస్మీ, జగిత్యాల్ జిల్లా జమాతే ఇస్లామి హింద్ మాజీ అధ్యక్షులు లెక్చరర్ నైముద్దీన్ మాట్లాడుతూ, బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశంలోని హిందూ, ముస్లిం, సిక్, క్రైస్తవులు అన్ని మతాలకు, కులాలకు చెందిన వ్యక్తులు సమానంగా జీవించేందుకు భారత రాజ్యాంగాన్ని సవివరంగా రూపొందించారని తెలిపారు. అదేకాకుండా, ఏ మతానికి హాని కలగకుండా చట్టాలు రూపొందించిన గొప్ప నాయకుడిగా ఆయనను గుర్తించారు. అదేవిధంగా, హిందూ ధర్మం ప్రకారం హిందువులు భారతదేశంలో ఏ విధంగా జీవించాలో, వారి హక్కులు,ఆచారాలు, విశ్వాసాలను గౌరవించేలా భారత రాజ్యాంగంలో అవసరమైన చట్టాలను బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించారు అని. ఈ విధంగా ఆయన అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతను ఇచ్చి, దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించే రాజ్యాంగాన్ని రూపొందించిన మహానేత గా నిలిచారు. అదేవిధంగా,ఇస్లాం మతాన్ని అనుసరించే ముస్లింలు తమ షరియత్ నియమాల ప్రకారం జీవించేందుకు భారత రాజ్యాంగంలో అవసరమైన స్వేచ్ఛను కల్పిస్తూ చక్కటి చట్టాలను బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో రూపొందించారని లెక్చరర్ నైముద్దీన్ తెలిపారు. ఇది భారత రాజ్యాంగంలోని మత స్వేచ్ఛకు నిదర్శనమని భారతదేశ ప్రజలు బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క ఆలోచనలను వారు సూచించిన మార్గాన్ని ఎల్లప్పుడూ పాటిస్తూ ఎన్నటికీ మర్చిపోని విధంగా ఆయన నిలిచారని వారు తెలిపారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్. అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల దేశంలో రిజర్వేషన్ల అమలు ప్రక్రియతో సామాన్యుడు రాజ్యాధికారం , విద్యా ,ఉద్యోగ ప్రాధాన్యత లభించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోమిడి శేఖర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగోనీ బాలయ్య, ఆర పేట కాంగ్రెస్ నాయకులు పుడుకరపు ఈశ్వర్ రెడ్డి, ముగ్గు గణేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంజన్న టికెట్ల ఆదాయం 1కోటి 67 లక్షలు



**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 14 :** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలోని మూడు రోజులపాటు నిర్వహించిన చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తులు వివిధ రూపంలో టికెట్ల ద్వారా రూ. 1 కోటి 67 లక్షల 73 వేల 800 వందల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా దిగ్విజయంగా జయంతి ఉత్సవాలలో కీలక పాత్ర పోషించిన పోలీస్, ఆలయ సిబ్బందికి, అధికారులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చినప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళి



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 14 :** ప్రపంచంలోనే లిఖితపూర్వకంగా రచించిన అతిపెద్ద సర్వసత్తక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చినప్పుడే మహానీయుడు బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కు నిజమైన నివాళులని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అన్నారు. బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతోత్సవాలను పురష్కరించుకోని కోరుట్లలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణరావుతో కలిసి పూలమాలతో ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ మహానీయుడు అంబేద్కర్ తన జీవితాన్ని,తన కుటుంబాన్ని, తన వయస్సును లెక్క చేయకుండా దేశం కోసం, దేశంలోని పౌరులు అనగారిన ప్రజలకోసం సర్వస్వం త్యాగం చేసి అదించిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని అందుకే రాబోయే సమాజానికి రాజ్యాంగం పట్ల గౌరవం, దానిలోని విలువైన సమాచారం తెలియాలంటే పాఠ్యాంశాల్లో రాజ్యాంగం పెట్టడమే ఉత్తమమని చిన్న వయసు నుండే అభ్యసించడం వల్ల యువతకు రాజ్యాంగం పట్ల పరిపూర్ణమైన అవగాహన పెరుగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పేట భాస్కర్ విజ్ఞప్తి చేశారు. తన వెంట వివిధ ప్రజా సంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, పసుల కృష్ణ ప్రసాద్,ఎలిశెట్టి గంగారెడ్డి, షాహేద్ మహ్మద్ షేక్,ఇట్యాల రాజేందర్, చింత భూమేష్ పాల్గొన్నారు.

## చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (14) :** టిఆర్ఎస్ పార్టీ నిర్వహించన చలో వరంగల్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని డబ్బా మాజీ సర్పంచ్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుప్పాల నర్సయ్య కోరారు. ఈసందర్భంగా సోమవారం మాట్లాడుతు ఈనెల 27న భారీ సంఖ్యలో నిర్వహించ తలపెట్టిన చలో వరంగల్ బహిరంగ సభకు నలుమూలల నుండి టిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తోకల డేవిడ్, దుద్దుల మైపాల్, కోటి అరుణ్, సుంకరి రాజేష్, మేకల సాయి కృష్ణ, శోభన్ ,దేవరెడ్డి, మల్లేష్, కోటి రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని సన్మానించిన కొండగట్టు ఆలయ ఈవో



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 14 :** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతిని శాంతియుతంగా నిర్వహించడానికి కృషి చేసిన జిల్లా ఎస్పీ అశోకుమార్ను సోమవారం కొండగట్టు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ జయంతి ఉత్సవాల్లో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా భద్రతతో కూడిన, శాంతియుత వాతావరణంలో దర్శనంచేసుకునేలా చర్యలు తీసుకున్న పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తి అయ్యేందుకు సహకరించిన భక్తులు, ప్రజలకు పోలీస్ శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ సునీల్, మల్యాల సీఐ నీలం రవి, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరీఫ్ అలీ ఖాన్, ఎస్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలు విమర్శలు మానుకోవాలి



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఏప్రిల్ 14 :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకపోతున్న క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు పోటీపడి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆ ప్రతిష్ట పాలు చేయడానికి చౌకబారు విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారతి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మోడీ అమిత్ షా ల మెప్పు పొంది తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి కొరకు పాకులాడుతున్నారన్నారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని కష్టపడి రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేస్తుంటే ఓర్వలేని బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇకనైనా మారకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ సమావేశంలో జిల్లా సేవాదళ్ ప్రధానకార్యదర్శి దొడ్డి పట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తిదాయకం అంబేద్కర్ జీవితం



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 14 :** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. సోమవారం రాయికల్ మండలం,పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ ఫలితం ద్వారానే దేశంలో బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ విధానాలను ప్రపంచ దేశాలు ఆచరిస్తూ ఆయనకు ఉన్నత స్థానాన్ని కేటాయిస్తున్నాయని అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. సంస్కరణలకు ఆధ్యుడని భీమ్ రావు రాంజీ అంబేద్కర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గా సుపరిచితుడని 1891 ఏప్రిల్ 14, 1956 డిసెంబర్ 06 జీవిత కాలంలో ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేతల సంఘసంస్కర్త, అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు బాపురపు నర్సయ్య,కాయితి శంకర్, చింతకుంట సాయికుమార్,అల్లే పురుషోత్తం,రామ్ కి, భూమయ్య, అశోక్,రాజేష్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,నాయకులు కొయ్యేడి మహిపాల్,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్, ఆనందం,గోపాల్,నరేష్,రాకేష్ నాయక్, రాజ రెడ్డి,మసూద్,రాజేష్, నరసింహ రెడ్డి,జక్కుల రవి, నవీన్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబెడ్కర్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఏప్రిల్ 14 :** వెల్గటూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అంబెడ్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ రేగుంట నరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సయ్య మాట్లాడుతూ ఈదేశానికి భవిష్యత్తులో ఏమి కావాలి, ఎటువంటి బాటలో నడవాలి అని బీద, బడుగు, బలహీన వర్గాలు, తాడిత, పీడిత ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమసమాజంలో అందరూ ఒక్కటిగా బతకడానికి ఏమి కావాలని ఒక దూరదృష్టితో ఆలోచన చేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. రాజ్యాంగం భారతదేశ ఔన్నత్యాన్ని పెంచిన డా.అంబేద్కర్ మన దేశంలో పుట్టడం, మన అందరికీ ఆదర్శనీయులు కావడం మన అందరి పూర్వ జన్మ సుకృతమన్నారు. ఇంతటి గొప్ప మహనీయుడి 134వ జయంతి సందర్భంగా ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కంకణబద్దులు కావాలని నర్సయ్య పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొమ్ము రాం బాబు,డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్,ఎస్ ఐ ఉమాసాగర్, ఆర్ ఐ రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుండాటి సందీప్ రెడ్డి, బిసి సెల అధ్యక్షుడు బండెల ఉదయ్ గౌడ్, ఆలయ కమిటీ ఛైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,దళిత సంఘాల నాయకులు రామిల్ల లక్ష్మణ్, రవి,సతీష్,తాటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం

**-టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 14 :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని సన్న బియ్యం లబ్ధిదారు దేవనపెల్లి గంగ నివాసంలో సోమవారం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, నాయకులు ఎలేటి మహిపాల్ రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత, మాజీ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం, ఏంబేరి సత్యనారాయణ, నేమూరి భూమయ్య, చిటిమెల్లి రంజిత్ గుప్తా, బొల్లె నరసయ్య, చిలువేరి విజయ్, అయిండ్ల గణేష్, తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోభారత రాజ్యాంగ నిర్మాత డా,బి,ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వెల్గటూర్, కిషన్రావుపేట, పైడిపల్లి గ్రామాల్లోఉత్సవకమిటి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.వెల్గటూర్ లో జరిగిన కార్యక్రమంలో వ్యవ సాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్స న్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి మండలకాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు టి,శైలేందర్ రెడ్డి, అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరివాడ ని ఆయన ఆశయ సాధనకోసం ప్రతిఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమాల్లో యువత,పలు సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## పిఆర్టియు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 14 :** రాజ్యాంగ నిర్మాత, ఆర్థికవేత్త, న్యాయవాది, భారత దేశ మొదటి న్యాయ శాఖ మంత్రి దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న డా.బి. ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను పిఆర్టియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టియు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు, భూపతి రావు, రాజేందర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాలరావు, మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు జూపాక సుదర్శన్ రాజేందర్ రావు, శ్యామ్ సుందర్, గంగాధర్, నాయకులు హరీష్, విజయరావు, రాజేష్, సురేందర్, రమేష్, శ్రీధర్, గంగరాజు, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారం చేసిన నూతన కార్యవర్గం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 14 :** వాసవి క్లబ్ గ్రేటర్ మెట్ పల్లి నూతన అధ్యక్ష కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం వాసవి గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా కొండూరి రాజేష్, కార్యదర్శిగా జిల్లా నవీన్, కోశాధికారిగా ముక్క నరేష్ లచే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ రాణి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వాసవి క్లబ్ గ్రేటర్ మెట్ పల్లి వారు పేదలకు సేవా కార్యక్రమంలో ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ,పట్టణ అధ్యక్షులు రాంబాబు ,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు ఎరిమెళ్ళ మనోజ్, వాసవియన్స్ మానుక రాజేంద్రప్రసాద్, రావికంటి పవన్, జితేందర్ కొత్త సునీల్ వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అందరికీ సమన్యాయం

**-కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 14 :** అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అందరికీ సమన్యాయం లభిస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణలలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూప కల్పనలో ఆయన చేసిన కృషికి దేశ ప్రజలు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన అందించిందని అన్నారు.

# దేశంలో అందరికంటే గొప్ప నేత డాక్టర్ బీఆర్ అంబేద్కర్

**-అంబేద్కర్ ఆశయ సాధనకు ఎంఐఎం పార్టీ కృషి చేస్తుంది**

**-ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, ఏప్రిల్ 14 :** భారతదేశంలో అందరికంటే గొప్ప సుగుణాలు కలిగిన, బృహత్తర ఆశయాలు ఉన్న నాయకుడు కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమేనని ఎంఐఎం పార్టీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ సారథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అలుపెరగకుండా కృషి చేస్తుందని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. సోమవారం నగరంలోని కోర్టు చౌరస్తా లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, జయంతి ఉత్సవాల కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమంలో గులాం అహ్మద్ హుస్సేన్ హాజరై మాట్లాడారు. మహాత్మా గాంధీ కంటే సైతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప నేతగా పరిగణించబడతారన్నారు. ఈ దేశ ఉన్నతం కోసం ప్రపంచ దేశాలు గర్వించేలా రాజ్యాంగాన్ని రచించి దేశంలోని దళిత ముస్లిం బడుగు వర్గాల కోసం ప్రత్యేకమైన కార్యాచరణ రూపొందించిన అపర మేధావి అని పేర్కొన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా, సాలారే మిల్లత్ మాజీ హైదరాబాద్ ఎంపీ సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ మాడు పట్టుబట్టి ఆలంపల్లి పోచయ్య అనే దళిత నేతను గ్రేటర్ హైదరాబాద్ మేయర్ పీఠంపై జనరల్ సీట్లో కూర్చోబెట్టిన చరిత్ర కేవలం ఎంఐఎం పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు. జనరల్ స్థానంలో ఏ రాజకీయ పార్టీ అయినా దళితులను కూర్చోబెట్టిన దాఖలాలు లేవన్నారు. దేశంలో దళిత ముస్లిం బడుగు వర్గాలపై ఎక్కడ అన్యాయం జరిగిన హత్యాచారాలు జరిగిన వాటిని ఖండిస్తూ పార్లమెంటు వేదికగా తమ పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గొంతెత్తి బిజెపి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని చెప్పారు. పార్లమెంట్లో యావత్తు ఎంపీలలో జై భీమ్ అని గర్జిస్తూ నినదించిన మొట్టమొదటి ఈ తరం నాయకుడు బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు బిజెపి పార్టీ తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. దళిత ముస్లింలపై దేశంలో తినే ఆహారంపై తొడుక్కునే దుస్తులపై ఆంక్షలు విధిస్తూ చివరికి దళిత ముస్లింల దానమిచ్చిన భూములపై సైతం బిజెపి ప్రభుత్వం కన్ను పడిందన్నారు. అందుకే దేశంలోని దళితులు ముస్లింలు బడుగు బలహీన వర్గాలు ఒక్కటై రాజ్యాంగాన్ని బిజెపి ప్రమాదకర పార్టీ నుండి రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎంఐఎం పార్టీ అలుపెరగకుండా శక్తివంచన లేకుండా కృషి చేస్తుందన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో అభివృద్ధికి బాట వేసుకుందాం

**-కాకా మనవనిగా పార్లమెంట్లో ఆదరిస్తున్నారు**

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 14 :** అంబేద్కర్ స్ఫూర్తితో అభివృద్ధికి బాట వేసుకునే బాధ్యత మనందరిపై ఉందని అలాగే పార్లమెంటులో కాక మనవడిగా ఎందరో ఆదరిస్తున్నారని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోనీ బస్టాండ్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ఎంపీ వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ఎన్నో కుట్రలు ప్రస్తుత ప్రభుత్వం చేస్తోందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాల కొరకు కాకా వెంకటస్వామి గతంలో ఎన్నో మార్లు పోరాటం చేయడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే నేడు ప్రతి ఒక్కరు విద్యావంతులుగా ఎదుగుతున్నారని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరం హక్కుల కోసం పోరాటం చేస్తామని ఏదో ఒక కుట్ర చేసి రాజ్యాంగాన్ని మార్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసిన ఘనత బిజెపి ప్రభుత్వాన్ని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను బిజెపి నేత కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్లో హేళన చేశారని తెలిపారు. 14, 15 నాటికల ప్రకారంగా సమాన హక్కులు బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించారని పేర్కొన్నారు. మహిళల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. గతంలో విశాఖ ట్రస్టు ద్వారా అన్ని గ్రామాల్లో చేతిపంపులు మరియు పాఠశాలల్లో బెంచీలు అందజేయడం జరిగిందని అన్నారు. మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ భవనానికి తన వంతుగా సహాయం చేస్తానని కాక వారసునిగా మాట ఇస్తున్నానని మాట తప్పేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ,మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మచ్చ గిరి రాము, అంబేద్కర్ సంఘ నాయకులు కుక్క రవి, గుర్రం లక్ష్మి మల్లు, నక్క శంకర్, కుక్క చంద్రమౌళి, అంబటి కనకయ్య, దాసరి రామస్వామి, లల్లు, భూపల్లి మల్లేష్, దాసరి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట నూతన ఎస్.ఐగా బి.ప్రేమానంద్

**-మూడు నెలలకోసారి ఎస్.ఐ ల మార్పిడి**

**-వాస్తు దోషం పేరిట గతంలోనే గేట్లు మార్పిడి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట. ఏప్రిల్ 14 :** ఎల్లారెడ్డిపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గంభీరావుపేట నూతన ఎస్ ఐ గా బి ప్రేమానంద్ ఆదివారం రాత్రి ఎస్ఐ గా విధుల్లో చేరారు. వేములవాడ పట్టణ ఎస్ఐ గా పనిచేసిన బి. ప్రేమానంద్ ఇక్కడికి బదిలీ పై వచ్చారు. ఇక్కడ ఎస్ఐ గా పనిచేసిన లావుడ్యా శ్రీకాంత్ గ్రూప్ -2 అధికారిగా ఎంపికయ్యారు. దీంతో ఇక్కడి నుండీ సెలవు పై వెళ్లిపోయారు.ఆయన స్థానంలో తాజాగా ప్రేమానంద్ ఎస్ ఐ గా జాయిన్ అయ్యారు. మండలంలో శాంతిభద్రతలు కాపాడడం కోసం అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు శాంతి భద్రతలు కాపాడడం కోసం ఆయా గ్రామాల ప్రజలను ఆయన కోరారు.

**మూడు నెలల కో ఎస్. ఐ బదిలీ**

మూడు నెలల కో ఎస్. ఐ బదిలీ. గంభీరావుపేట మండల పోలీస్ స్టేషన్ కు ఎస్. ఐ గా విధుల్లో చేరిన ప్రతి ఒక్క ఎస్.ఐ మూడు నెలల నుండీ ఆరు నెలల వరకు కూడా ఎస్. ఐ గా పూర్తిస్థాయిలో విధులు నిర్వహించకుండా బదిలీ యో లేదా వేరే ఉద్యోగానికి ఎంపిక కావడం వల్ల ప్రతి మూడు ఆరు నెలల కోసారి బదిలీ కావడం చర్చనీయంశంగా మారింది. వాస్తు దోషమని గేట్లు సైతం మార్పిడి? గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో గతంలో వాస్తు దోషం గా భావించి ఇక్కడి పోలీస్ స్టేషన్ గేట్లు సైతం మార్పిడి చేసినా ఎస్. ఐ లు ఏదో కారణం చేత ఎస్ఐ లు తరచూ మారుతున్నారు. ప్రతి మూడు ఆరు నెలలకో సారి ఎస్ఐ లు మారుతుండడంతో ఇక్కడి పోలీస్ స్టేషన్ వార్తల్లో కెక్కింది.

## అందరి చూపు శ్రీధర్ బాబు వారసుడిపైన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 14 :** అందరి చూపు అతనిపైనే ఉన్నాయి. వయసు మాత్రం 16 సంవత్సరాలు ఎత్తు మాత్రం ఆరడుగుల రెండు ఇంచులు అందరిచూపు అతనిపైనే ఉంది.రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తనయుడు దుద్దిళ్ళ అనిరుద్ పైన పడింది. కమాన్ పూర్ ప్రాంతానికి ఆయన ఆదివారం తండ్రి శ్రీధర్ బాబుతో రావడం జరిగింది.చూపు కు ఎర్రగా బుర్రగా ఉండడంతోపాటు ముందు చాలా మంది ఎవరు అని ప్రశ్నించారు. దీంతో మంత్రి శ్రీధర్ బాబు తనయుడు అని తెలియడంతో అతనితో సెల్ఫీలు దిగుతూ అభిమానులు కనిపించారు. కానీ మొదటిసారి వ్యవసాయ ప్రాంతానికి మరియు సింగరేణి ప్రాంతానికి అనిరుద్ రావడంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 14 :** కమాన్ పూర్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతి ఆధ్వర్యంలో ఆదివారం చీరల పంపిణీ నిర్వహించారు. మాజీ స్పీకర్ దివంగత శ్రీపాదరావు వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీపాద విగ్రహం వద్ద వైనాల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ పేదలకు అన్నదానంతో పాటు చీరల పంపిణీ చేయడం మహా పుణ్య కార్యక్రమాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈనెగంటి భాస్కరరావు, ఇనగంటి రామారావు, మారేలి రాజిరెడ్డి, బోలెపల్లి శంకర్ గౌడ్, ఆకుల ఓదెలు, కామెర నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 14 :** ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి అని షీ టీం ఇన్చార్జ్ స్నేహలత అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, సుల్తానాబాద్ మండలం నర్సయ్యపల్లి లోని గ్రామపంచాయతీ వద్ద ప్రజలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మెట్ కళ్యాణి పాల్గొన్నారు.

# అంబేద్కర్ లేనిదే రాజ్యాంగం లేదు

**-అంబేద్కర్ ఆశయ సాధనకుకృషి చేద్దాం**
**-ఏఎంసీ చైర్మన్ షేక్ సాభేరా బేగం గౌస్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 14 :** అంబేద్కర్ లేనిదే రాజ్యాంగం లేదు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ ఏఎంసీ చైర్మన్ షేక్ సాభేరా బేగం గౌస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,సింగల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణ్ రావు,ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్,ఈ జయంతి సభకు అధ్యక్షత వహించిన గడ్డం జితేందర్‌లు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటూ మండలంలోని వివిధ గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే జాతి బాగుపడు తుందని అంబేద్కర్ అన్నారని స్మరించు కున్నారు.అంబేద్కర్ అందరివాడు ఆయన రాసిన రాజ్యాంగం వల్లే రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందు తున్నాయని వక్తలు అభిప్రాయపడ్డారు , ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి,వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనం దరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహాను భావుని దేశసేవను స్మరించుకున్నారు . దళిత అభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని వక్తలు ఉద్ఘాటించారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి శు భాకాంక్షలు తెలుపుకున్నారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేద్దామని సభలో ప్రతిజ్ఞ చేశారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు ఇప్పించాలని గడ్డం జితేందర్ కోరగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 14 :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ము స్త్యాల గ్రామం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య మరియు గ్రామస్థులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని లావణ్య అన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి,దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామగిరి నాగరాజు సుందిల్ల కృష్ణా కాంగ్రెస్ పార్టీ విలేజీ అధ్యక్షులు రాము రఘు సంజీవ్ రాకేష్ కృష్ణ స్వామి పోసమ్మ లక్ష్మీ రాజేషం పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 14 :** రామగిరి మండలంలో పలు బాధిత కుటుంబాలను మంత్రి శ్రీదర్ బాబు సోమవారం పరామర్శించారు.మండలం లోని నాగేపల్లి లో గొల్లపల్లి రాయమల్లు సతీమణి రమాదేవి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు రత్నాపూర్ గ్రామ పంచాయతీ లోని రాంనగర్ లో..ఆటో యూనియన్ నాయకులు ఎం డి యాసిన్ వారి తండ్రి అబ్బాసలి (80) సోమవారం తెల్లవారు జామున ఆకస్మికంగా చనిపోయారు బాధిత కుటుంబాన్నితెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీదర్ బాబు పరామర్శించారు.. వివరాలను అడిగి తెలుసుకున్నారు కుటుంబ సభ్యులను ఓదార్చారు కుటుంబంలో.. యాజమాని నీ కోల్పోవడం బాధాకరమని. సానుభూతి తెలిపారు... మంత్రి వెంట బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షులు.తోట్లతిరుపతి యాదవ్ మండల కాంగ్రెసు అధ్యక్షులు రోడ్డ బాపన్న జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య. రామగిరి మండల కాంగ్రెసు పార్టీ నాయకులు ముస్త్యాల శ్రీనివాస్ వనం రాంచందర్ రావు బర్ల శ్రీనివాస్ తీగల సమ్మయ్య బుచ్చిబాబు అరెల్లి కొమురయ్య ఏల్లె రాంమూర్తి వేగోలపు శ్రీనివాస్ చిందం మహేష్ కాటం సత్యం గొర్రె నరేష్ కొలిపాక సారయ్య దాసరి శివ ఉడుత శంకర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు పబ్బతి రాధారెడ్డి కొరకొప్పుల నీరజ కెక్కర్ల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 14 :** తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతిని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాటం జరిగింది అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల యువజన అధ్యక్షులు కర్ర మణికంఠ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి విద్యాసాగర్,మల్లెత్తుల తిరుపతి, జంగా రామకృష్ణారెడ్డి, నీలాం సాగర్ రెడ్డి, వేన్నం శేఖర్ రెడ్డి ఎర్రోళ్ల రాజయ్య, కర్ర రమేష్, కర్ర కొమురయ్య , కర్ర జీవన్, కర్ర రవి, చెవుల మల్లేశం కర్ర రవీందర్ కర్ర సుధాకర్ కాలువ సందీప్ కాల్వ శ్రీనివాస్, తుంగ శ్రీకాంత్. చెవుల రాహుల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది ఆధ్వర్యంలో జయంతి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 14 :** రామగుండం రీజియన్ లోని ఆర్ జి టు సింగరేణి సంస్థ సెక్యూరిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించు కున్నారు.ఎస్ అండ్ పిసి ఆర్చి టు ఏరియాలోభారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వా జయంతి కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫిట్స్ సెక్రటరీ అరుకాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిధి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్జి 2 వైస్ ప్రెసిడెంట్ బొక్కల శ్రీనివాస్ ఐఎన్‌టి యుసి జిల్లా ఉపాధ్యక్షులు మార్కండేయ ఏఐటిసి ఫిట్ సెక్రటరీ ఏ నర్సయ్య అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ లచ్చయ్య బిఎంఎస్ నాయకులు నీలం రవి టీబీజీకేఎస్ నాయకులు ఐ శ్రీనివాస్ మరియు హెచ్ఎంఎస్ నాయకులు బంగారు స్వామి సిఐటియు నాయకులు ఎం శ్రీహరి జెమీదర్ మజీద్ ఎస్సీ ఎస్టీ నాయకులు పానుగంటి రాజలింగం సల్లం శ్రీనివాస్ ఈ మహేందర్.వక్తలు సంతోష్ టీచర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది డ్రైవర్స్ అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం స్వీట్ పంపిణి చేయడం జరిగింది.

## కమాన్‌పూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 14 :** కమాన్‌పూర్ మండలం లోని గ్రామ గ్రామాన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించుకున్నారు. గుండారం కమాన్‌పూర్ జూలపల్లి పెంచికలపేట నాగారం పేరా పల్లి రొంపికుంట ,సిద్దిపల్లె గొల్లపల్లి ఆయా గ్రామాల్లో మరియు గ్రామ పంచాయ తీల వద్ద అంబేద్కర్ జయంతి వేడుకల ను నిర్వహించుకున్నారు.జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శ నగర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి ప్రముఖ కాంట్రాక్టర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గొల్లపల్లి శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, అంబేద్కర్ అవార్డు గ్రహీత సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం కేంద్ర కమిటీ సభ్యుడు ఇరుగురాళ్ల శ్రీనివాస్, కల్లేపల్లి నర్సింగరావు ఇరుగు రాళ్ల పర్వతాలు ఇరుగు రాళ్ల చందర్ తిరుపతి చొప్పరి సంతోష్ రెబల్ రాజ్ కుమార్, రమేష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గుండారం గ్రామపంచాయతీ వద్ద గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నీవల్ల అర్పించారు.

## దారుల్ ఖైర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 14 :** మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ దారుల్ ఖైర్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని మతీన్ అండ్ ఫ్రెండ్స్ అధ్యక్షుడు తాడ వీరారెడ్డి, హరి కుమార్ అన్నారు. నగరంలోని సోమవారం అంగడి ప్రాంతంలో దారులు ఖైర్ ఆధ్వర్యంలో వేస వికాలం దృష్ట్యా బాటసారులకు వ్యాపారులకు, కొనుగోలుదారుల సౌకర్యార్థం, వివిధ గ్రామాల నుంచి కరీంనగర్ కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చల్లని మినరల్ వాటర్ కూల్ క్యాన్లను ఏర్పాటు చేశారు. ఇది నిరంతరంగా వేసవికాలం ముగిసే వరకు నిర్వహిస్తామని నిర్వాహకులు డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. ఈసందర్భంగా వీరారెడ్డి, హరి కుమార్ లు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కోసం అనునిత్యం పరితపిస్తూ హిందూ ముస్లిం భాయి భాయి అనే నినా దంతో దారులు ఖైర్ స్వచ్ఛంద సేవా సంస్థ సామాజిక కార్యక్రమాలు నిర్వహి స్తోందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మతిన్, దారుల్ ఖైర్ సభ్యులు అహ్మద్ అల్ జైదీ, నజీబ్ అహ్మద్, అబ్దుల్ వసీ, మహమ్మద్ ఉస్మాన్, అజీమ్ ఖాన్, అబ్దుల్ అజీజ్, జమాలొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

**-అంబేద్కర్ జయంతి వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**




**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 14 :** నవభారత వైతాళికుడు, సామాజిక సమతా స్ఫూర్తి, సమున్నత విజ్ఞాన మూర్తి,బడుగుల దీప్తి,అణగారిన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా గ్రామాలు పండుగ వాతారణాన్ని సంతరించుకున్నాయి.జైభీమ్ నినాదాల తో పల్లెలు మార్మోగాయి. ఆయా చోట్ల జరిగిన ఈ వేడుకల్లో మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అల్గునూరులో...**

తిమ్మాపూర్ మండలం అల్గునూరులో నిర్వహించిన జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ పాదయాత్రలో మానకొండూర్ శాసనసభ్యుడా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. పతాకావిష్కరణ అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు,ఎస్ కొండల్ రావు,మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, రమేశ్,బుడిగె కొండయ్య, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి,ఎల్క రాజు,దుర్గా ప్రసాద్, రెడ్డిగాని రాజు,రజాక్,పులి కృష్ణ, ముక్కిస రత్నాకర్ రెడ్డి,కంది లక్ష్మారెడ్డి, కాలువ స్వప్న,కాలువ మల్లేశం, కంది అశోక్ రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, కాత కొమురయ్య,పి. మహేందర్, కొమ్మ శ్రీనివాస్, తొర్తి అరవింద్, తునికి మహేందర్,నాగేందర్,చిందం కిష్టయ్య, పి.మల్లారెడ్డి ముంజ శ్రీకాంత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

**మానకొండూర్ లో...**

మానకొండూర్ మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతోపాటు పార్టీ నాయకులు పూలమాలలు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ హక్కులు, సమ న్యాయం కోసం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఇ. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కోండ్ర సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, మడుపు ప్రేమ్ కుమార్, వరాల చారి, ఎన్. రవి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ర సంపత్, ఆరెల్లి సుమన్ , సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో**

బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు ఐలేని శ్రీనివాసరెడ్డి, రొడ్డ మల్లేశం, నర్సింగం , చెప్యాల శ్రీనివాస్ గౌడ్, కుమార్, బైర సంతోష్, శ్రావణ్, మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**-హర్షం వ్యక్తం చేసిన బుగ్గారం ప్రజలు**
**-సిఎం రేవంత్ రెడ్డి, అంబేద్కర్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం**



**చురకలు విలేఖరి,బుగ్గారం, ఏప్రిల్, 14 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమ వారం రాజకీయాల కతీతంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అధికారికంగా జరిగిన ఈ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమానికి బుగ్గారం పంచాయతీ సెక్రటరీ అక్బర్ తగిన ఏర్పాట్లు చేశారు. సమ న్వయంతో అన్ని పార్టీల నేతలను ఆయన ఆహ్వానించారు. అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య నాయకులు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, తెలంగాణ జన సమితి, డీఎస్పీ తదితర పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, మండల ప్రముఖులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.ఈ వేడుకలు ఘనంగా జరగడంతో బుగ్గారం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఇటీవలనే బిసి రిజర్వేషన్ల శాతాన్ని 42 శాతానికి పెంచడం, అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో ను విడుదల చేయడం పట్ల, సభికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.సిఎం రేవంత్ రెడ్డి, అంబేద్కర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ముందుగా ఒక్కొక్కరుగా అంబెద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రముఖులు మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఏర్పాట్లు ఘనంగా చేసిన పంచాయతీ కార్యదర్శి అక్బర్ సేవలను గుర్తించి రాజకీయాలకతీతంగా సభికులు అందరూ కలిసి శాలువాతో ఘనంగా అక్బర్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అభిమానులు, వివిధ పార్టీల నేతలు, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలైన చుక్క గంగారెడ్డి, రాయిల్ల రవి కుమార్, కండ్లె మదన్, వేముల సుభాష్, నగునూరి నర్సాగౌడ్, సిగిరి అంజిత్,నక్క జితేందర్, నక్క చెంద్రమౌళి, దూడ పోచారాజు, డా.నక్క రాజు, దూడ జీవన్, ఎండీ రహమాన్, పొన్నం సత్తయ్య గౌడ్, మూల శ్రీనివాస్ గౌడ్, జంగ శ్రీనివాస్, తాడేపు లింగన్న, కోడిమ్యాల రాజన్న, నక్క సాగర్, లతో పాటు యువకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు.ఆగ సురేష్**



**చురకలు విలేఖరి,మెట్ పల్లి , ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని. మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు ఆగ సురేష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ పార్కులో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ ఫలితం ద్వారానే దేశంలో బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ విధానాలను ప్రపంచ దేశాలు ఆచరిస్తూ ఆయనకు ఉన్నత స్థానాన్ని కేటాయిస్తున్నాయని తెలిపారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్, ముత్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు గడువు పొడిగించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 14 :** రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పొడిగించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్ ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ధర్మపురి పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరుసగా మూడు రోజులు సెలవు లు రావడంతో కుల ధృవీకరణ పత్రాలు అందక చాలా మంది దరఖాస్తు చేసుకోలేక పోయారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం దరఖాస్తు గడువు పొడిగించాలన్నారు. నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి సెలవులు ఎక్కువ రావడంతో దరఖాస్తు దారులు దృవ పత్రాల కోసం ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గడువు పెంచాలన్నారు.నాలుగు ఐదు రోజులుగా సర్వర్ సమస్య వలన కూడా దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకోలేక పోయారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు స్తంభంకడి శ్యాం, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు బోగ రమేష్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి స్కూల్లో వీడ్కోలు హంగామా



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 14 :** కోరుట్ల పట్టణంలోని విశ్వ శాంతి హై స్కూల్లో తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకొని ఉన్నత చదువుల కోసం వెళుతున్నారని ఇంటర్ మీడియట్ విద్య అనేది చాలా కఠినమైనదని విద్యార్థులు తల్లి దండ్రులను గురువులను గౌరవిస్తూ కష్ట పడి కాకుండా ఇష్ట పడి చదుకోవాలని తల్లిదండ్రుల గురువుల పేరు నిలబెట్టాలన్నారు.కార్యక్రమం లో విద్యార్థులు తమకు పాఠశాల తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొంటూ మేము ఎక్కడికి వెళ్లిన తాము విద్యాభ్యాసం చేసిన పాఠశాలను గురువులను మర్చిపోమన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రములు ఆహుతులను అలరించాయి. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ బ్రహ్మన్న శంకర్ శర్మ, ప్రధాన వక్త బట్టు హరి కృష్ణ,ప్రిన్సిపాల్ కిరణ్ డైరెక్టర్స్ పాలెపు రామ కృష్ణ శర్మ చీటీ సత్యంరావు, గంగిశెట్టి కృష్ణ, కటుకం రాజేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరం విజయవంతం



**చురకలు విలేకరి, మేడిపల్లి, ఏప్రిల్ 14 :** జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం లయన్ సభ్యులు మెన్నేని కిరణ్, రావు, ఆనుమల్ల విలాస్, అభిలాష్ లు ప్రోగ్రాం చైర్పర్సన్లుగా వ్యవహరించగా, ఉచిత నేత్ర వైద్య శిబిరంకు పరిసర గ్రామాల నుండి132 మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పరీక్షించి ఆపరేషన్ అవసరమున్న 46 మందిని గుర్తించి వారిని ఉచిత రవాణా ద్వారా రేకుర్తి లయన్స్ క్లబ్ ఆసుపత్రికి పంపించారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జగిత్యాల అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్, సభ్యులు పోతు గణేశ్,కమలాకర్, ప్రశాంత్, మరిపెల్లి శ్రీనివాస్,గుండేటి రవి, రత్నాకర్,సతీశ్, రాము. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 14 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్స్,టీ బీసీ జేఏసి జిల్లా శాఖల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం జిల్లా కేంద్రంలో ఆయా సంఘాల అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ ,టీ బీసీ జేఏసి జిల్లా కార్యాలయల్లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని, ఉద్యోగ,పెన్షనర్ల, కార్మికుల ,బీసీ వర్గాల హక్కులని



రక్షించుకోవడానికి ఐక్యంగా ఉండాలన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ధరణి స్థానంలో భూ భారతి చట్టం పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం భూ పరిపాలనలో నూతన అధ్యాయమని ,గ్రామాల్లో రెవెన్యూ సేవలు పునరుద్ధరణ జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.బీసీ, ఎస్సీలకు,ఎస్టీలకు , మైనార్టీలకు సర్కారు భూములు ఉన్న గ్రామాల్లో, పట్టణాల్లో అర్హులకు పట్టాలివ్వాలని కోరారు.బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పనకు అసెంబ్లీలో తీర్మానం చేసి ,గవర్నర్ ఆమోదం పొంది కేంద్ర ప్రభుత్వం కు పంపడం పట్ల టీ బీసీ జేఏసి పక్షాన తెలంగాణ ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్,ఉపాధ్యక్షుడు వెల్లుల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, సంయుక్త కార్యదర్శి డిండిగాల విఠల్,టీ బీసీ జేఏసి రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్, జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్,కార్యదర్శి ములస్తం శివప్రసాద్,మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,యువజన అధ్యక్షుడు కూసరి అనిల్కుమార్,కార్యదర్శి పంబాల రాంకుమార్,జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు పుప్పాల నర్సింగ రావు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు

# ముందస్తు చర్యలే ఆయుధం



**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 14 :** అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలే ఆయుధమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక ప్రచార పోస్టర్లు ఎస్పీ అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్గి ఉండాలని, చిన్నపాటి అప్రమత్తత వలన పెద్ద ప్రమాదాలను నివారించవచ్చన్నారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే 101కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ కృష్ణాకాంత్, ఎల్ఎఫ్ రవీందర్, జి.మధు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ దూరదృష్టి వల్లే తెలంగాణ సాకారమైంది

**-హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 14 :** భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ స్థలం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటం వద్ద ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ని అంబేద్కర్ పొందుపరిచారని, తద్వారా.. బలవంతంగా ఒక ప్రాంత ప్రజలను వేరే రాష్ట్రాల్లో కొనసాగించలేరని, వారికి పరిపాలనాపరంగా అన్యాయం



జరుగుతున్నప్పుడు.. ప్రత్యేక, కొత్త రాష్ట్ర ఏర్పాటు కోరుకుంటే.. కేంద్రం సహకరించే విధంగా, పార్లమెంటులో సాధారణ మెజారిటీతో తీర్మానం చేసి ఆమోదించి కొత్త రాష్ట్రం ఏర్పాటు చేసుకునే విధంగా వెసులుబాటు ఆనాడే అంబేద్కర్ కల్పించారని తెలిపారు. మెజారిటీ ప్రాంత ప్రజలు, నాయకులు తమ ఆధిపత్యంతో... అన్యాయానికి గురవుతున్న వారిని కట్టడి చేయలేరని, వారి స్వేచ్ఛకు హక్కులకు ఆకాంక్షలకు భంగం కలిగించలేరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో రాజ్యాంగాలను పరిశీలించి అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని, భవిష్యత్తులో తలెత్తే సమస్యలను కూడా ఆయన ఊహించి వాటికి పరిష్కారం చూపారని ప్రశంసించారు. బడుగు బలహీన దళిత వర్గాలకు ప్రత్యేక హక్కులను రాజ్యాంగంలో కల్పించారని, తద్వారా వారికి ఎన్నో అవకాశాలు వచ్చాయని అన్నారు. దళిత బహుజనులను పైకి తీసుకువచ్చేందుకు ఎన్నో చట్టాలను తీసుకువచ్చారని అన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సీమాంధ్ర ప్రాంత నాయకులు ఒత్తికి తెచ్చినప్పటికీ.. బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ కేంద్రంలో అన్ని పార్టీలను ఒప్పించి కేంద్రంపై ఒత్తిడి పెంచి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమించారని, కేంద్రం తెలంగాణ ఇచ్చే పరిస్థితిని సృష్టించారని గుర్తు చేశారు. హైదరాబాదులో అందరూ గర్వపడే విధంగా కేసీఆర్ అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం.. దేశంలోనే ఇక్కడ లేని విధంగా దళిత బంధు పథకాన్ని అమలు చేసిందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే సత్తా తమ పార్టీకి ఉందని అన్నారు. రాజ్యాంగం లో అంబేద్కర్ పొందుపరచిన ప్రాథమిక హక్కుల వల్లే నేడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని అన్నారు. ఏప్రిల్ 27న జరిగే కెసిఆర్ హాజరయ్యే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, నాగూర్ల వెంకన్న, తంగెడ మహేందర్, సింగల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్, తంగేడ నగేష్, శ్రీకాంత్ గౌడ్, పిట్టల మహేందర్, ఎల్తూరి స్వామి, ఐక్య జప్సన్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులర్పించిన దొగ్గలి శ్రీధర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 14 :** ఆర్థిక వేత్త న్యాయ కోవిదుడు రాజ నీతిజ్ఞుడు అంటరానితనం వివక్షపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు, అక్షరమే ఆయన ఆయుధం ఆత్మవిశ్వాసమే ఆయన ఇంధనం దేశభక్తియుదయమే ఆయన జీవిత ధ్యేయంగా జీవించిన త్యాగశీలి ప్రజల్లో సమతను మమతను కాంక్షించి బడుగు బలహీన రాజ్యాంగంపై రక్షణ నిచ్చిన దేశ ప్రజల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారత దేశ భాగ్య విధాత తొలి న్యాయశాఖ మంత్రి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కోర్టు చౌరస్తా లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

## జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 14 :** రామగిరి మండలం బేగంపేట లో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని బేగంపేట గ్రామంలోని హమాలీ భవనం వద్ద హమాలీ కార్మికులతో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు మరియు బేగంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

# సమాజ నిర్మాణమే అంబేద్కర్కు ఘనమైన నివాళి

**-సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్(సింగరేణి భవన్) ఏప్రిల్ 14 :** భారత జాతిని ఏకతాటిపై నిలిపేందుకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన స్వప్నించిన సమ సమాజ నిర్మాణం కోసం అందరం కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి భవన్ లో సోమవారం జరిగిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా మాట్లాడారు. స్వతంత్ర భారతదేశ ప్రగతికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిశా నిర్దేశం చేసిందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల వల్లే ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛా, సమానత్వం,సమాన అవకాశాలు లభించాయన్నారు.కార్మికులకు, మహిళలకు హక్కులను కల్పించిన ఆయన అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని కొనియాడారు.ప్రపంచంలోనే ప్రభావశీల వ్యక్తుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడు అని కొనియాడారు. అంబేద్కర్ చెప్పినట్లుగానే



విద్య ద్వారానే అవకాశాలను దక్కించుకోగలుగుతామని, ప్రతీ ఒక్కరు చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధి బోడ భద్రు మాట్లాడారు. కార్యక్రమంలో సింగరేణి భవన్ అధికారులు,ఉద్యోగులు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.